

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## నేడు బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమన్వయ కమిటీ సమావేశం

**బిట్రగుంట, జనవరి 19 ప్రభాతవార్త** బోగోలు మండలం కొండబిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై ఈ నెల 20వ తేదిన కొండబిట్రగుంట దేవస్థానంలో కావలి ఆర్డీవో శీనానాయక్ అధ్యక్షతన సమన్వయ కమిటీ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి రాధాకృష్ణ తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పాల్గొనున్నారని తెలిపారు. ఈ ఏడాది బ్రహ్మోత్సవాలు మార్చి 2వ తేది నుండి 8వ తేది వరకు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

## ఉదయగిరి వైద్యశాలలో వైద్యం కరువు



**ఉదయగిరి, జనవరి 19 ప్రభాతవార్త** ఉదయగిరి లోని ప్రభుత్వ వైద్యశాల పేద ప్రజలకోసం కోట్ల రూపాయాలు ఖర్చుపెట్టి అనేక సదుపాయాలు కల్పించి సాక్షాత్తు ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి చైర్మన్‌గా ఉన్నా కూడా అరకొర వసతులతో వైద్యసేవలు అందించలేక అబాసుపాలౌతున్నదని ప్రజలు వాఖ్యానిస్తున్నారు. కొని రోజుల క్రితం అప్పసముద్రంకి చెందిన ఒ మహిళకు పాము కాటుకు గురికాగా వైద్యం కోసం వచ్చిన ఆవిడ ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు వేచి చూడాల్సి వచ్చిందంటే ఉదయగిరి వైద్యసేవలు ఏరకంగా ప్రజలకు అందుబాటులో ఉంటున్నాయో అధికారులు తెలుసుకోవాలని బాధితులు వాపోతున్నారు.బుధవారం నాడు గండిపాలెంలో జరిగిన ఒ ప్రమాదంలో కాలుదెబ్బతిన్న బాదితుడు వైద్యచికిత్స కోసం ఆసుపత్రికి రాగా ఎముక విరిగిందనే భావనతో వైద్యశాలలో ఎకె ్స రే మిషన్ పనిచేయంలేదు మీరు ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలక వెల్లండని వైద్యులు సూచించడం బాధాకరం.చిన్నచిన్న విషయాలకే పెద్దాసుపత్రికి వెళ్లండి అంటు చేతులు దులుపుకుంటున్నారని పేద ప్రజలకు వైద్యం అందించాల్సిన డాక్టర్లు పట్టించుకోకవపోవడం పేదల పాలిట శాపంగా మారిందని ఇప్పటికైన ఉన్నతాధికారులు ,ప్రజాప్రతినిదులు ఉదయగిరి వైద్యశాల గురించి పట్టించుకొని ఉదయగిరి చుట్టుపక్కల ప్రజలకు మెరుగైన వైద్యం అందే విధంగా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## జలజీవన్ మిషన్ పనులు మరింత వేగవంతం కావాలి



**కోవూరు, జనవరి 19ప్రభాతవార్త :** కోవూరు ఆర్‌డబ్ల్యూఎస్ సబ్ డివిజన్ పరిధిలోని ఐదు మండలాల్లో చేపడుతున్న జలజీవన్ మిషన్ పనులు మరింత వేగవంతం కావాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీనివాసకుమార్ అన్నారు. కోవూరు మండలం ఇనమడుగు, లేగుంటపాడు గ్రామ పంచాయతీల్లో నిర్మాణంలో ఉన్న ఓవర్ హెడ్ ట్యాంక్ పనులను ఆయన నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేపట్టే ఈ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి అన్నారు. అదేవిధంగా ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలకు లోబడి పనులు సాగాలన్నారు. జలజీవన్ మిషన్ పనుల్లో అలసత్వం లేకుండా సకాలంలో పూర్తిచేసేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ పరిశీలనలో ఆయన వెంట ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ లీలాప్రకాష్, ఏఈ జగదీష్‌లు ఉన్నారు.

## ముగిసిన పెద్ద దర్గా గంధ మహోత్సవం

**నెల్లూరుటౌన్, జనవరి 19, ప్రభాతవార్త:** నెల్లూరు నగరం చిన్నబజార్‌లోని నెల్లూరు పెద్ద దర్గా గంధ మహోత్సవం వైభవంగా ముగిసింది. ఖాజాపీర్ సాహెబ్ బందన్‌వాజ్ సర్కారు వారి గంధ మహోత్సవం ముగింపు రోజు భక్తులకు గంధం, తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. పీఠాధిపతి కె.ఎస్.ఎస్.బాబాసాహెబ్ బందన్‌వాజీ మాట్లాడుతూ గురువారం తెల్లవారుజామున దర్గాకు గంధం ఊరేగింపుగా చేరుకోవడం జరిగిందన్నారు. అనంతరం పీఠాధిపతి, మత పెద్దలు ప్రత్యేకంగా మత సామరస్యానికి ఈ దర్గా ప్రతీక అన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక దువా చేశారన్నారు. 405 గంధము గుల్బర్గా దర్గా వారి మనుమడు ఖాజా పీర్ సాహెబ్ బందన్‌వాజ్ సర్కార్ నెల్లూరు పెద్ద దర్గాలో జరిగిన గంధంలో నెల్లూరు పీఠాధిపతి కె.ఎస్.ఎస్.బాబాసాపహెబ్ బందన్‌వాజ్, తమిళనాడు పీఠాధిపతి మౌలానా సాహెబ్, హాషిమి షాకమల్ సర్తాజ్‌సాహెబ్ ఈ గంధ మహోత్సవంలో పాల్గొన్నారని చెప్పారు.

## ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీకి రూ.10 లక్షల విరాళం



**నెల్లూరు అర్బన్, జనవరి 19, ప్రభాతవార్త:** సమాజసేవలో తోడ్పడుతున్న ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీకి రూ.10 లక్షల విరాళం అందించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధర్‌బాబు పేర్కొన్నారు. గురువారం మధ్యాహ్నం నగరంలోని కలెక్టరేట్ తిక్కన ప్రాంగణంలో ప్రవాస భారతీయులు విన్నకోట లక్ష్మీనరేంద్రబాబు రూ.10 లక్షల బ్యాంకు చెక్కును జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతినిధులకు అందజేశారు. విన్నకోట లక్ష్మీ నరేంద్రబాబు, వారి తల్లిదండ్రులు విన్నకోట లక్ష్మీదేవి, విన్నకోట వెంకటేశ్వరరావుల స్మారకార్థం ఈ బ్యాంకు చెక్కును ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్వర్యంలో నిర్వహిస్తున్న క్యాన్సర్ ఆసుపత్రిలో ఒక గది నిర్మాణం కోసం వెచ్చించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఐఆర్‌పీఎస్‌కు విరాళం అందజేసి సమాజాభివృద్ధికి తోడ్పడిన ప్రవాస భారతీయులు విన్నకోట లక్ష్మీ నరేంద్రబాబును అభినందించారు. నెల్లూరు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సమాజ సేవలో దేశంలోనే గొప్ప పేరు ప్రఖ్యాతులు గాంచిందన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ క్యాన్సర్ ఆసుపత్రి జనరల్ మేనేజర్ ఎం.డి.జుబేర్, డాక్టర్‌లు నాగేశ్వరరావు, శ్రీలక్ష్మీ, ఐఆర్‌సిఎస్ కమిటీ సభ్యులు రంగయ్యనాయుడు, విన్నకోట శివ, విన్నకోట నాగరాజు, నిమ్మల వెంకటేశ్వర్లు, జె.వి.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## కాపు,బలిజ నేతల్ని ముఖ్యమంత్రిగా చేయాలి

**కావలి, జనవరి 19 ప్రభాతవార్త** కాపు, బలిజ నేతల్ని ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేయాలన్నదే తన ఆలోచన అని కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్ తెలిపారు. గురువారం కావలిలో ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ కాపులకు సియం పదవి ఇచ్చేందుకు మద్దతు ఇస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అప్పుల ఊబిలోకి కూరుకుపోయిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పనితీరు ఏ మాత్రం బాగాలేదన్నారు. రాష్ట్రంలో ఎగ్జిక్యూటివ్ వ్యవస్థ పనిచేయడం లేదన్నారు. పార్లమెంటరీ వ్యవస్థ కూడా కుళ్లి పోతుందన్నారు. డబ్బుంటే తప్ప ఎంపి, ఎమ్మెల్యేలు కాలేకపోతున్నారన్నారు. అమరావతిలో వంద మంది ఐఎఎస్, ఐపిఎస్‌లు వుంటే ఒక్కరు కూడా రావడం లేదన్నారు. వర్క్ ఫ్రమ్ హోమ్ పేరుతో ఇంటికే పరిమితమవుతున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పనితీరుపై విమర్శల వర్షం కురిపించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిస్థితులు బాగాలేవన్నారు. ఎస్సీల పరిస్థితి దుర్భరంగా మారిందన్నారు. స్కాలర్‌షిప్‌లు ఆగిపోయాయన్నారు. బలహీనవర్గాలకు చదువు దెబ్బతినిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ధనవంతులకే బ్యాంకులలో రుణాలు, పేదలకు మొండిచేయి చూపిస్తున్నారన్నారు. రానున్న ఎన్నికలలో కాపు, బలిజ సామాజిక వర్గానికి చెందిన వారిని సియంగా చేసేందుకు తనవంతు గట్టిగా కృషి చేస్తానన్నారు.

## కార్పొరేషన్‌లో యోగి వేమన జయంతి



**నెల్లూరు కార్పొరేషన్, జనవరి 19, ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజా కవి యోగి వేమన జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. కమిషనర్ హరిత యోగి వేమన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సంఘ సంస్కర్తగా తెలుగు జాతికి యోగి వేమన అందించిన సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ యాకసిరి వాసంతి, డిప్యూటి కమిషనర్ చెన్నుడు, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రమాదాలను అరికట్టండి

**నెల్లూరు అర్బన్, జనవరి 19, ప్రభాతవార్త:** నగరంలోని 16వ డివిజన్ ఆదిత్యనగర్ చిల్డ్రన్స్ పార్కు ప్రాంతంలో ఇటీవల కాలంలో భారీ సీలింగ్ ట్యాంకర్లు ఇష్టపూరితంగా తిరుగుతుండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. కృష్ణపట్నం పోర్టుకు జాతీయ రహదారికి పోవాల్సిన ఈ వాహనాలు చింతారెడ్డిపాళెం చిల్డ్రన్స్ పార్కు మీదుగా వాహనాలు తిరుగుతూ ఇబ్బంది కలిగిస్తున్నాయి. ఈ సమస్య అక్కడ ప్రజల సంఘాలు ఎన్నోసార్లు హెచ్చరించినా గానీ ఫలితం లేకుండాపోయింది. కావున అధికారులు దీనిపై దృష్టి పెట్టి ఈ భారీ వాహనాలు ఇటువైపు వెళ్లకుండా ఆపాలని కోరుతూ కలెక్టర్ అర్జీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమ్యూనిస్టు నాయకులు కలెక్టర్‌కు వినతిపత్రం అందించడం జరిగింది.

# యోగివేమన గొప్ప దార్శనికులు, సంఘ సంస్కర్త



**నెల్లూరు అర్బన్, జనవరి 19, ప్రభాతవార్త:** సమాజాన్ని చైతన్యపరచిన యోగివేమన గొప్ప దార్శనికులు, సంఘ సంస్కర్త అని వారు చూపించిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని జిల్లా కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధర్‌బాబు పిలుపునిచ్చారు. గురువారం ఉదయం నగరంలోని కలెక్టరేట్ తిక్కన ప్రాంగణంలో జిల్లా పర్యాటక సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో యోగి వేమన జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా వవిచ్చేసిన జిల్లా కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధర్‌బాబు, సంయుక్త కలెక్టర్ రోనంకి కూర్మనాథ్‌తో కలిసి యోగి వేమన చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతిప్రజ్వలన గావించి ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యోగి వేమన గొప్ప మహనీయులని, వారిని స్మరించుకునే అవకాశం రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందన్నారు. వారు తెలుగు జాతికి, తెలుగు బాషకు చేసిన సేవలను ఎనలేనివన్నారు. తెలుగు సాహిత్యంలోను, తెలుగువారి జీవితంలో వేమన పద్యాలు ఎప్పటికీ విడదీయరాని బంధం కలిగి ఉన్నాయన్నారు. పిల్లలకు చిన్నప్పటి నుంచి పాఠశాలల్లో ఎలా అయితే నేర్పిస్తున్నామో పెద్దయ్యాక కూడా వారికి ఉపయోగపడే గొప్ప విషయాలు వేమన పద్యాల్లో ఉన్నాయన్నారు.

ఇటువంటి పద్యాలు ప్రతి ఒక్కరికి కంఠతహ రావడంతో పాటు గుర్తుంటాయన్నారు. 400 సంవత్సరాలు అయినప్పటికీ వేమన పద్యాలు ఇప్పటికి తగినట్టుగా, అవసరమైనట్టుగా ఉండడం గొప్ప విషయమన్నారు. జీవితంలో అన్ని విషయాల్లోనూ ఆయన స్పందించారని, అప్పటి సమాజంలో ఉన్న రుగ్మతలు, వ్యసనాలు కానీ గమనించి వాటి నుంచి బయటపడగలమని గుర్తించి తనతో ఆగిపోకూడదనే ఉద్దేశంతో భావితరాల వారికి చిన్నపిల్లల నుంచి పెద్ద వారి వరకు పామరులకు చదువుకున్న వారికి అందరికి అర్థమయ్యే రీతిలో అందించిన గొప్ప మహనీయులని, అవి ఎప్పటికీ అజరామయంగా ఉన్నాయన్నారు. వేమన సాహితీ సంపద 200 సంవత్సరాల పాటు ప్రచురణకు నోచుకోలేదని ప్రజల నోళ్లలో నానుతూ ఉండేదన్నారు. అప్పటి బ్రిటీషు అధికారి చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ ప్రజలలో ప్రచారంలో ఉన్న వేమన పద్యాలను విని వాటిని పరిశోధించి అన్నింటికి పుస్తకరూపంలో ప్రచురణకు పూనుకున్నారన్నారు. శతకం అంటే 100 పద్యాలని, ఈ 200 సంవత్సరాలుగా ఇంకా కొన్ని వందల పద్యాలు చాలా మంంది కవులు జత చేయడంతో 400 పద్యాలకు పైగా ఉన్నట్లు తెలుస్తోందన్నారు. కవులు వినిపించిన వేమన పద్యాలు, కవితలతో ఉగాది పండుగ ముందుగానే వచ్చినట్టు ఉందని చెప్పారు. అంతకుమునుపు పలువురు కవులు, విద్యార్థులు వినిపించిన వేమన పద్యాలు, కవితలు ఎంతగానో ఆకట్టుకున్నాయన్నారు. వేమన పద్యాలు వినిపించిన విద్యార్థులను జిల్లా కలెక్టర్ అభినందించడంతో పాటు పలువురు కవులకు శాలువాలు, జ్ఞాపికలతో జిల్లా కలెక్టర్, సంయుక్త కలెక్టర్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటక సాంస్కృతిక అధికారి కనకదుర్గ భవాని, డీఈవో వి.ఎస్.సుబ్బారావు, ఆర్ఐవో ప్రసాద్‌రావు, సర్వశిక్ష ఏపీసీ ఉషారాణి, జిల్లా రచయిత సంఘం అధ్యక్షులు జయప్రకాష్, పలువురు కవులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# స్ట్రాంగ్ రూము ఏర్పాటును పరిశీలించిన అడిషనల్ ఎస్పీ



**కోవూరు, జనవరి 19ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో ఈ నెల 22వ తేది జరగనున్న పోలీస్ కానిస్టేబుల్ పరీక్షకు సంబంధించిన ప్రశ్నాపత్రాలను భద్రపరిచే స్ట్రాంగ్ రూము ఏర్పాట్లను గురువారం అడిషనల్ ఎస్పీ హిమవతి నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్ట్రాంగ్ రూములో ఉన్న కిటికీలకు పటిష్టమైన కార్డ్‌బోర్డు ఏర్పాటు చేసేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. శుక్రవారం ఉదయం ఈ పరీక్షకు సంబంధించి ప్రశ్నాపత్రాలు రానున్నాయని, వీటిని పటిష్టమైన బందోడస్తు మధ్య స్ట్రాంగ్ రూములో ఏర్పాటు చేసేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కళాశాలలో 1200 యువకులు పరీక్ష రాస్తున్న దృష్ట్యా దానికి సంబంధించిన ఏర్పాట్లు , తదితర విషయాలపై కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమ్‌తో చర్చించారు. అదేవిధంగా ప్రతి రూములో ఎంత మంది విద్యార్థులు పరీక్ష రాస్తున్నారు, దానికి సంబంధించిన ఏర్పాట్లు పారదర్శకంగా చేపట్టాలని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.

అనంతరం పరీక్ష కు వచ్చేందుకు విద్యార్థులు తెచ్చిన వాహనాలు ఎక్కడ పార్కు చేయాలనే విషయమై రూరల్ డీఎస్పీ వీరాంజనేయరెడ్డి, కోవూరు సీఐ రామకృష్ణారెడ్డిలకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కోవూరు ఎస్సై వెంకటేశ్వరరావు, వెంకటాద్రి నాయుడు, తదితరులు ఉన్నారు.

## కారుణ్య నియామకాలు, పదోన్నతులు కల్పించాలి



**నెల్లూరు కార్పొరేషన్, జనవరి 19, ప్రభాతవార్త:** నెల్లూరు కార్పొరేషన్‌లో పని చేస్తూ చనిపోయిన వారి కుటుంబసభ్యులకు కారుణ్య నియామకాలు, అలాగే విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగులకు పదోన్నతులు వీలైనంత త్వరగా కల్పించాలని గురువారం మున్సిపల్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు దద్దోలు చక్రపాణి ఆధ్వర్యంలో కమిషనర్ హరితకు వినతిపత్రం అందజేశారు. ఇటీవల కోవిడ్ బారిన పడి కొంతమంది ఉద్యోగులు మరణించారని తెలిపారు. కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత సత్వరమే కొంతమందికి కారుణ్య నియామకాల కింద ఉద్యోగాలు కల్పించారని, అందుకు మున్సిపల్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తరపున కమిషనర్‌కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా పొందాల్సిన కొంతమందికి కారుణ్య నియామకాల కింద ఉద్యోగ వసతి కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రవి, శివకుమార్, నాజర్, జంషిద్ అహ్మద్, కోరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అసమ్మతి నాయకులతో నియోజకవర్గ పరిశీలకులు భేటీ



**వింజమూరు,జనవరి19ప్రభాతవార్త:** ఉదయగిరి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి అసమ్మతి నేతలతో ఉదయగిరి నియోజకవర్గ పరిశీలకులు కొడవలూరి ధనుంజయరెడ్డి భేటీ అయ్యారు. గురువారం స్థానిక ఆర్అండ్‌బి అతిథిగృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండలం నుండి పలు పంచాయతీలకు చెందిన ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్, పార్టీ నేతలతో ఒక్కొక్కరితో కొడవలూరి ధనుంజయరెడ్డి భేటీ అయ్యారు. వైసిపి గెలుపుకొరకు పనిచేసిన నాయకులకు, కార్యకర్తలకు నేడు ఏమాత్రం ప్రాధాన్యత లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం అధికారుల వద్ద కూడా తమ మాట చెల్లుబాటు కావడం లేదని దాంతో పార్టీ కార్యక్రమాలకు దూరమవుతున్నామే తప్ప పార్టీమీద అభిమానం లేక కాదన్నారు. ఎమ్మెల్యే ఒంటెద్దు పోకడలతోనే మండలంలో ఇలాంటి పరిస్థితి నెలకొందన్నారు. నేతలు కొడవలూరి దృష్టికి తెచ్చిన ప్రతి సమస్యను సానుకూలంగా విన్నారు .అనంతరం ధనుంజయరెడ్డి నేతలకు దిశ, నిర్దేశం చేశారు. ఏ ఒక్కరు అసంతృప్తి చెందాల్సిన అవసరం లేదని వైసిపి నేతలకు మండలంలో వారి మాట చెల్లుబాటు అయ్యేలా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని దృష్టిలో ఉంచుకొని వైసిపి గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు .మండలంలోని నేతలకు సమస్యలేమైనా ఉంటే తన దృష్టికి తెస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. అందరూ సమిష్టిగా పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోని నేతల అభిప్రాయాలను ముఖ్యమంత్రికి విన్నవిస్తానన్నారు . పలువురు నేతలు తాగునీరు, రహదారుల సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు. ఎన్నో ఏళ్ళుగా వింజమూరును మున్సిపాల్టీ హోదా కల్పించాలని ఎదురుచూస్తున్నా మన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి, ఎంపిటిసి సభ్యులు పల్లాల కొండారెడ్డి, చాకలికొండ ఎంపిటిసి సభ్యులు దేగా వంశీ, ఊటుకూరు ఎంపిటిసి సభ్యులు గువ్వల మల్లిఖార్జున బుక్కాపురం ఎంపిటిసి సభ్యులు ప్రసన్న , వింజమూరు ఎంపిటిసిలు యాకశిరి భవాని, ఆనంగి రమణయ్య, బసిరెడ్డి సుమలత, వనిపెంట హైమావతి, నల్లగొండ్ల ఎంపిటిసి ఉంటా లక్ష్మమ్మ, బుక్కాపురం సర్పంచ్ షేక్ రసూల్, కాటేపల్లి సర్పంచ్ విజయలక్ష్మి , నాయకులు కాటం రమణారెడ్డి, గోపిరెడ్డి రమణారెడ్డి, షేక్ తాటిచెట్ల కాలేషా, అబ్దుల్ సలాం, చల్లా మాల్యాద్రి యాదవ్, ఆనంగి సురేష్, గాలి శేషయ్య, మిడదాల వేణురెడ్డి , మందాది కొండారెడ్డి , బి.సుబ్బరత్నమ్మ, ఉంటా సుబ్బరాయుడు, మస్తాన్, పలసాని నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మానవ తప్పిదాల వల్లే అత్యధిక సంఖ్యలో రోడ్డు ప్రమాదాలు



**కావలి, జనవరి 19 ప్రభాతవార్త** మానవ తప్పిదాల వల్లే దాదాపు 80 శాతం రోడ్లు ప్రమాదాలు సంభవిస్తున్నాయని కావలి డిఎస్పీ వెంకట రమణ తెలిపారు. కావలి ఆర్టీసి గ్యారేజి ఆవరణలో గురువారం 34వ జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల్ని ఘనంగా ప్రారంభించారు. రవాణా శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అప్రమత్తంగా వుంటూ డ్రైవింగ్ చేస్తే తమ వాహనంతో పాటు ఎదుటి వాహనదారులు, పాదచారులు క్షేమంగా వుంటారన్నారు. ప్రాణాలు ఎంతో విలువైనవని అందుచేత వాహనచోదకులు జాగ్రత్తగా వాహనాలు నడపాలన్నారు. మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ సుందర్‌రావు మాట్లాడుతూ 80 శాతం రోడ్డు ప్రమాదాలు మానవ తప్పిదాల వల్ల జరుగుతుంటే మిగతా 20 శాతం రోడ్డు కండీషన్, వాతావరణ పరిస్థితులు కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. వాహనం స్థితిని ఎప్పటికప్పుడు గమనిస్తూ వుండాలన్నారు. పొగమంచు, వర్షం వున్నప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనం నడపకూడదన్నారు. ఎపిఎస్ఆర్‌టిసి కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు మాట్లాడుతూ ఆర్టీసిలో అతి తక్కువ ప్రమాదాలు నమోదవుతున్నాయన్నారు. అందుకు కారణం తాము తీసుకుంటున్న జాగ్రత్తలేనని తెలిపారు. డ్రైవర్‌కు బ్రీతింగ్ టెస్ట్ అనంతరమే బస్సు నడిపేందుకు అనుమతిస్తామన్నారు. ఒకవేళ బ్రితింగ్ టెస్ట్‌లో డ్రైవర్ దొరికిపోతే కఠిన చర్యలు చేపడతామన్నారు. తరచుగా డ్రైవర్లకు రిఫ్రేష్‌మెంట్ ట్రైనింగ్ ఇస్తున్నామన్నారు. బస్సుల కండీషన్లు ఎప్పటికప్పుడు పరిశీలిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కావలి ఒకటవ పట్టణ, రూరల్, కలిగిరి సర్కిల్ ఇన్స్‌పెక్టర్లు శ్రీనివాసరావు, రాజేష్, సాంబశివరావు, రవాణా శాఖ అధికారి కరుణాకర్, ఆర్టీసి గ్యారేజి ఇన్‌చార్జ్ ఖాజామొహిద్దీన్, కావలి పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని పలువురు ఎస్ఐలు, బస్సు, టాక్సీ,ఆటో డ్రైవర్లు, ఆర్టీసి గ్యారేజి సిబ్బంది పాల్గొన్నారు.

**శుక్రవారం పట్టణంలో భారీ ర్యాలీ...** 34వ జాతీయ రహదారి భద్రతా వారోత్సవాలు పురస్కరించుకొని కావలి పట్టణంలో శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ సుందర్‌రావు తెలిపారు. ఈ ర్యాలీలో కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, ఆర్డీవో శీనానాయక్, డిఎస్పీ వెంకట రమణ, పోలీస్, రవాణా, ఆర్టీసి శాఖల సిబ్బంది, ఆటో కార్మికులు పాల్గొంటారని తెలిపారు. శనివారం డ్రైవర్లకు ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏరియా వైద్యశాల వైద్యులు, రెడ్‌క్రాస్ తదితర సంస్థలు సహకరిస్తాయని తెలిపారు.

## ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి నోరు అదుపులో పెట్టుకో



**నెల్లూరు,జనవరి19 ప్రభాతవార్త-విద్య** తమ పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని జనసేన పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి గునుకుల కిషోర్ హితవు పలికారు. గురువారం నగరంలోని స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రజల్లో తమ పార్టీకి వస్తున్న ఆదరణ చూసి వైకాపా నాయకులకు మతి భ్రమించిందన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డితో సహా వైకానా నాయకులు అందరూ ప్రజా సమస్యలను పక్కనపెట్టి పవన్ నామ స్మరణ చేస్తూ కాలం వెల్లదీస్తున్నారని ఎద్దేవా చేశారు. జిల్లాలోని కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డికి మంత్రి పవదవిలో చోటు దక్కక పోవటంతో పిచ్చి పట్టినట్లు మాట్లాడుతున్నారన్నారు. కోవూరులో అక్రమలేఅవుట్‌లు, ఇసుక అక్రమ రవాణా, నష్టాల్లో ఉన్న ఆక్వారైతులు, అక్రమ గ్రామెల్, మైనింగ్ తవ్వకాలు, ఆర్బికే కేంద్రాల్లో యూరియా కొరత, అద్వానంగా పల్లెల కనెక్టివిటీ రోడ్లు, పెన్షన్స్‌రద్దు, స్మశాన వాటికల కబ్జా, రైతులకు గిట్టుబాటు ధర, షుగర్ ప్యాక్టరీ మూసివేత, రైతులకు బకాయిల చెల్లింపు, ఉద్యోగులకు బకాయిల చెల్లింపు, మంచినీటి కొరత నివారణ, పల్లెలకు బసు ్సల ఏర్పాటు, సచ్చివాలయాల పనితీరు వంటి వాటితో ప్రజలు నానా ఇబ్బందులు పడుతుంటే వీటిని పరిష్కరించటం చేతకాని ఎమ్మెల్యే ప్రసన్న తమ అధినేతపై ఆరోపణలు చేయటం సిగ్గుచేటన్నారు.ఎమ్మెల్యేల బాటలో మంత్రులు కూడా పయనిస్తున్నారని, మంత్రి ఎల్లంపలి శ్రీనివాస్, అమర్నాద్, జబర్ధస్ రోజా, అంబట్టి రాంబాబు, వంటి వారు వారి స్థాయికి మంచి, స్థాయి మరిచి చేస్తున్న అనుచిత వ్యాఖ్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇలాంటి మాటలు మళీ మళీ వస్తే వైకాపా నాయకులు తగిన గుణపాఠం చేపేందుకు జనసైనికులు సిద్ధంగా ఉన్నారన్నారు. ఎమ్మెల్యే పదవి పక్కన పెటితే ఆలీ ముందు నగర కార్పోరేషన్‌లో ఓ కార్పోరేటర్‌గా గెలుసా ్తరో లేదో ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. రానున్న రోజుల్లో వైకాపా కు ప్రజలు తగిన బుద్ది చెప్పి జనసేనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంధర్, చిన్నరాజా, బాలు, వెంకటేష్, అలేఖ్, రేవతి, షాజహాన్, ప్రసన్న, ఇంతియాజ్, తదితరులు పాల్గొన్నారు.

## బాలురతో సమానంగా బాలికలను కూడా ప్రోత్సహించండి



**బిట్రగుంట, జనవరి 19 ప్రభాతవార్త** ప్రతి ఇంట్లో బాలురతో సమానంగా బాలికలను కూడా ప్రోత్సహించాలని కోరుతూ అంగన్‌వాడీ కార్యకర్తలు పిలుపునిచ్చారు. బోగోలు మండలం విశ్వనాధరావుపేట పంచాయతీలో బేటి బచావో, భేటి పడావో అనే కార్యక్రమంపై గ్రామ సభ నిర్వహించి ర్యాలీ చేపట్టారు. బాలికల సంరక్షణపై నిర్వహిస్తున్న వారోత్సవాలలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. బాలికలకు కూడా సమాన అవకాశాలు ఇచ్చి ప్రోత్సహించాలన్నదే ఈ కార్యక్రమం ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు లక్ష్మి, నిర్మల. జాన్సీ, మహిళా పోలీస్ సెలీనా, తల్లులు పాల్గొన్నారు.

## చెవి, గొంతుకు సంబంధించిన డాక్టర్లను నియమించాలి

**కావలి రూరల్, జనవరి 19 ప్రభాతవార్త** కావలి ఏరియా వైద్యశాలలో చెవి, గొంతుకు సంబంధించిన డాక్టర్లను నియమించి వాటికి సదరన్ సర్టిఫికేట్లు ఈ వైద్యశాలలోనే ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని వైసిపి కావలి నియోజకవర్గ దివ్యాంగుల అధ్యక్షులు పోసిన వెంకట్రావు కోరారు. బుధవారం కావలి ఆర్డీవో శీనా నాయక్‌ని కలిసి ఆయన వినతి పత్రం అందజేశారు. అనంతరం పోసిప వెంకట్రావు మాట్లాడారు. చెవుడు, మూగకు సంబంధించిన డాక్టర్లు కావలి ఏరియా వైద్యశాలలో లేరన్నారు. వీటికి సంబంధించిన సదరన్ సర్టిఫికేట్లకు ఎంతో కష్టపడి దివ్యాంగులు నెల్లూరుకు వెళ్తున్నారని తెలిపారు. ఇక్కడే డాక్టర్లను నియమిస్తే సదరన్ సర్టిఫికేట్లు ఇక్కడే దివ్యాంగులు పొందవచ్చునని తెలిపారు. దివ్యాంగులు ఇళ్ళ స్థలాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకుని వంద రోజులైందన్నారు. త్వరగా ఇళ్ళ స్థలాలు ఇచ్చి దివ్యాంగులను ఆదుకోవాలన్నారు. దివ్యాంగులకు బ్యాటరీ బండ్లు, ట్రైసైకిళ్లు లేక ఎంతో ఇబ్బందులు పడుతున్నారని దీనికి సంబంధించిన క్యాంప్‌ను ఏర్పాటు చేసి దివ్యాంగులకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగ నేతలు తల్లిబోయిన శ్రీనివాసులు, షేక్ నూర్‌బాబు, తాతా సుబ్బారావు, స్వాములు, తదితర నేతలు పాల్గొన్నారు.

## డేటా ఎంట్రీ ఆపరేటర్లకు ఉచిత శిక్షణ

**కావలి రూరల్, జనవరి 19 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి వారి ఆధ్వర్యంలో విక్రమ సింహపురి యూనివర్శిటీ కావలి పిజి సెంటర్‌లో డేటా ఎంట్రీ ఆపరేటర్లకు ఎటువంటి ప్రవేశ రుసుము లేకుండా ఉచిత శిక్షణ ఇవ్వనున్నారు. ఈ శిక్షణ కాలపరిమితి మూడు నెలలు. ఈ శిక్షణకు హాజరయ్యే వారికి రవాణా ఖర్చులు కూడా ఇవ్వడం జరుగుతుంది. ఈ శిక్షణలో చేరే వారికి విద్యార్హత టెన్త్, ఇంటర్, డిగ్రీ వుండాలి. కనీస వయసు 18 సంవత్సరాల నుండి గరిష్ట వయసు 35 సంవత్సరాల లోపు వుండాలి. కనీస విద్యార్హత టెన్త్ పాసై వుండాలి. ఈ శిక్షణా తరగతులు ఈ నెల 23వ తేది నుండి ప్రారంభమగును. వివరాలకు స్కిల్ హబ్ కోఆర్డినేటర్ 6301543185, పిజి సెంటర్ కోఆర్డినేటర్ 8686969123లలో సంప్రదించాలి.

## సీపీఐ పోరుబాట గోడ పత్రిక ఆవిష్కరణ



**కోవూరు, జనవరి 19 ప్రభాతవార్త** : కోవూరులోని ఎన్జీవో కార్యాలయ ప్రాంగణంలో బుధవారం బాధిత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 22న జరిగే సీపీఐ పోరుబాట మహాధర్నా గోడపత్రికలను సీపీఐ నేతలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎన్ రమణయ్య మాట్లాడుతూ ఈ మహాధర్నా కార్యక్రమానికి సీపీఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్య్కరమంలో వ్యవసాయ కార్మిక సంఘం జల్లా ఉపాధ్యక్షురాలు ఎస్కే ఫాతిమా, కోవూరు నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి ఎస్కే మున్వర్, మండల కార్యదర్శి టి. శంకర్, పట్టణ కార్యదర్శి ఎస్కే యస్థాని, ఎస్కే బాబు, ఎస్కే గౌసియా, హసీనాలు ఉన్నారు.

## యోగి వేమన గొప్ప సంఘ సంస్కర్త



**కోవూరు, జనవరి 19 ప్రభాతవార్త** : యోగి వేమన గొప్ప మహనీయులని, వారిని స్మరించుకునే అవకాశం రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందని కోవూరు తహసీల్దార్ ఎం. పద్మజ తెలిపారు. కోవూరులోని తహసీల్దార్ కార్యా లయంలో గురువారం యోగి వేమన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆ మహనీయుడు రచించిన పద్యాలు నేటికీ చిరస్థాయిగా నిలిచిపోయాయన్నారు. తెలుగువారి జీవితంలో వేమన పద్యాలు ఎప్పటికీ విడదీయరాని బంధంగా నిలిచిపోయాయన్నారు. ఈ సందర్భంగా ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ఇలియాజ్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రమణయ్య, సర్వేయర్ శ్రీనివాసులురెడ్డి, ఏఎస్‌వో చంద్రశేఖర్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనాథ్, గ్రామ రెవెన్యూ అధికారులు నాగేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

## శ్రీవెంకటేశ్వర కళాశాలలో "యోగా, ఆరోగ్యం" పై అవగాహన

**కొడవలూరు జనవరి 19 ప్రభాతవార్త** : కొడవలూరు మండలం, నార్త్‌రాజుపాలెంలోని శ్రీవెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల నందు గురువారం యోగా ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం జరిగినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ పి. కుమార్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్. టివిఎస్. రెడ్డి విచ్చేశారు. ఈ కార్యక్రమంలో అయన విద్యార్థులను ఉద్ధేసించి మాట్లాడుతూ యోగా సాధన చేయటం వలన జీవన విధానం ఉత్సాహంగా ఉడటంతో పాటు, చదివిన అంశాలు ఎక్కువ కాలం గుర్తుంటాయని పేర్కొన్నారు. అంతేకాక మానసిక ఆరోగ్యం చేకురుతుందని తెలిపారు. దీని కారణంగా ఒత్తిడికి దూరంగా ఉండవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కొడవలూరు ఎస్సై సుబ్బారావు, కళాశాల చైర్మన్ పెనుబల్లి బాబు నాయుడు, డైరెక్టర్ పెనుబల్లి కృష్ణచైతన్య, డాక్టర్ జ్యోతి, చంద్రమౌళి, విభాగాధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇరువర్గాల మధ్యఘర్షణ 5మందికి గాయాలు

**కలిగిరి, జనవరి 19, ప్రభాతవార్త;** ప్రభుత్వం చేపట్టిన భూపంపిణీ కార్యక్రమంలో ఒకే గ్రామంలోని ఇరువర్గాలమధ్య జరిగిన ఘర్షణలో 5మందికి గాయాలపాలైనారు. కలిగిరి యస్ఐ సూర్య ప్రకాష్‌రెడ్డి తెలిపిన వివరాలమేరకు ప్రభుత్వం చేపట్టిన భూపంపిణీకి భూమిలేని పేదలకు పంచేందుకు ప్రభుత్వ భూమి సేకరణలోబాగంగా రెవిన్యూ అధికారులు గురువారం కలిగిరి మండలం ఎరుకుల రెడ్డిపాళెం గ్రామానికి వెళ్లినారు. అక్కడి పొలాల విషయంలో అదికారులు అర్జీదారులు, వారికి చూపేభూముల విషయంలో పేర్లు చదువుతుండగా ఒకే వర్గానికి చెందిన ఇరువర్గాల మధ్య జరిగిన గొడవలు కొట్లాటకు దారితీశాయి. ఈ దాడిలో ముగ్గురికిభలమైన గాయాలు కాగా మరోఇద్దరికి స్వల్పగాయాలైనట్లు యస్ఐ తెలిపారు. గాయపడ్డ వారు కావలి ఏరియా వైద్య శాలలో శికిత్స పొందున్నారని కేసు నమోదుచేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని యస్ఐ తెలిపారు.

## 98వ గ్రిగ్స్ పోటీలలో పాల్గోనేందుకు రిజిస్ట్రేషన్ చేయించుకోండి

**రాపూరు, జనవరి 19 ప్రభాతవార్త** 98వ గ్రిగ్స్ రాపూరు జోన్‌కు సంబందించి పోటీలలో పాల్గోనే క్రీడాకారులు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలనిరాపూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, రాపూరు జోన్ వైస్ ప్రెసిడెంట్ దయాకర్ కోరారు. శుక్రవారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ 2022.2023 గ్రిగ్స్ పోటీలకు సంబందించి ఎంట్రీ ఫారమ్‌ను ఈ నెల23వ తేది లోపు ఆందజేయాలని కోరారు. ఈ పోటీలలో ప్రభుత్వముచే గుర్తించబడిన ప్రభుత్వ, జిల్లాపరిషత్, రెసిడెన్సియల్ స్కూల్స్‌తో పాటు, ప్రవేటు పాఠశాలలో చదువుకునే విద్యార్థినీ, విద్యార్దులందరూ అర్హులేనని తెలిపారు. ఈ పోటీలలో పాల్గోనదలచిన వారు. ఈ నెల 23వ తేది మద్యాహ్నాం 12 గంటల లోపు అందజేయాలన్నారు. అనంతరం వచ్చిన ఏంట్రీ ఫారమ్‌లు డ్రా తీసి క్రీడాకారులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. మరిన్ని వివరాలకు9490947694, 9440196596, 850041148 నెంబర్లను సంప్రంచాలన్నారు.

## విజేత ఇంగ్లీషు స్కూల్‌లో వేమన జయంతి వేడుకలు

**పొదలకూరు జనవరి 19 ప్రభాతవార్త** పొదలకూరు పట్టణంలోని రామమందిరం వీధిలోని విజేత ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో గురువారం యోగి వేమన జయంతిని పురస్కరించుకొని వేడుకలు నిర్వహించారు. తొలుత వేమన చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తరువాత కేకు కట్ చేసి విద్యార్దులకు పంచిపెట్టారు. ఈ సంద్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, విద్యార్దులు, వేమన జీవిత చరిత్ర గురించి చక్కగా వివరించారు. అనంతరం కరస్పాండెంట్ కామాక్షి మాట్లాడుతు వేమన తొలితరం గొప్ప కవి అని అభివర్ణించారు. ఆటవెలది పద్యాలతో చమాత్కారాలు రాయడంలో ఆయనకు సాటి లేరన్నారు. ఆయన రచనలు పామర్లకు సైతం అర్దమయ్యేంత సరళగా ఉంటాయని తెలిపారు. వేమన పద్యాలు విననివారు ఉండరేమో అనడంతో ఎటువంటి అతిశయోక్తి లేదని వేమన కీర్తిని కొనియాడారు. నాటి కాలంలోనే వేమనకు ఎనె న్నో బిరుదులు సత్కారాలు లభించాయని అన్నారు. ఆయన పేరిట పలు విశ్వవిద్యాలయాలు, గ్రంధాలయాలు స్దాపించారని అన్నారు. దీంతోపాటు భారత తపాలశాఖ ఆయన పోటోతో స్టాంపును కూడా విడుదల చేసిందని విద్యార్దులకు కరస్పాండెంట్ కామాక్షి గుర్తు చేశారు. అనంతరం వ్యాసరచన పోటీలలో గెలుపొందిన పలువురు విద్యార్దులకు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

## క్రికెట్ విజేతలకు బహుమతులు అందజేసిన కాకర్ల సురేష్



**ఉదయగిరి జనవరి 19 ప్రభాతవార్త** ఉదయగిరి మండల వ్యాప్తంగా 20 టీంలు పాల్గోన్న క్రికెట్ టోర్న మెంట్‌ను కాకర్ల చారిటబుల్ ట్రస్టు ఆద్వ ర్యంలో నిర్వహించడం జరిగింది. టోర్న మెం ట్‌లో భాగంగా 19 వ తేది నాడు వెంగళరావు నగర్ పంచాయితీ నందు ఫైనల్స్‌కి చేరుకున్న ఉదయగిరి డేంజరస్ భాయ్స్ టీం మరియు వెంగళరావు నగర్‌యూత్ టీంల మద్య ఫైనల్ మ్యాచ్ జరిగింది. అద్యంతం ఉత్కంఠభరితంగా జరిగిన ఈ మ్యాచ్‌లో ఉదయగిరి టీం విజే తగా నిలిచి కప్పుకైవశం చేసుకోవడం జరిగిం ది. ఎస్కె ఖాజానవాజ్ కెప్టెన్‌గా వ్యవహారించి ఫైనల్ మా ్యచ్ గెలిచిన ఉదయగిరి డేంజర్స్ బా య్స్ టీంకు ప్రదమ బహుమతి 20 వేలా 116 లు పిన్నిబోయిన ప్రసాద్ కెప్టెన్‌గా వ్యవ హా రించి రన్నర్‌గా నిలిచిన వెంగళరావునగర్ యూత్‌కి రెండోవ బహుమతి 10 వేల 116లు ముఖ్య అతిధిగా విచ్చేసిన కాకర్ల సురేష్ చేతుల మీదుగా ప్రధానం చేశారు. ఈకార్యక్రమంలో టిడిపి సీనియర్‌నాయకులు కాకర్ల వెంకట్, నిర్వాహకులు గుంటుపల్లి మాలకొండయ్య, వెంగ ప్రసాద్, బొద్దు వంశీ, నలి నరేంద్ర, పెద్ద ఎత్తున క్రికెట్ అభిమానులు పాల్గోన్నారు.

## క్రీడలలో యువత మానిసిక ఉల్లాసాన్ని పెంపొందించుకోవాలి




**ఇందుకూరుపేట జనవరి 19 ప్రభాతవార్త** ఇందుకూరుపేట మండలంలోని రావూరు గ్రామంలో గురువారం మహానంది సుబ్బరాయుడు జ్ఞాపకార్దం ఆయన కుటుంబసభ్యులు మహానంది సుబ్బరాయుడు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఆయన కుటుంబసభ్యులు నాగ ప్రతాప్, నాగప్రవీణా, ఆద్వర్యంలో మండలస్దాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కోవూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి విచ్చేసి బహుమతులు ప్రధానం చేశారు. ఈ టోర్నమెంట్‌లో మొదటి బహుమతి 20 వేలా 116, రెండో బహుమతి 10 వేలా 116, మూడో బహుమతి 5 వేల 116, మైపాడు బీచ్ జట్టు అందుకున్నారు. మొదటి బహుమతి రావూరుకి సంబంధించిన జట్టు కైవశం చేసుకున్నారు. బహుమతి అనంతరం దినేష్‌రెడ్డి మాట్లాడుతు యువత క్రీడలద్వారా మానాసిక ఉల్లాసాన్ని పెంపోందించుకోవాలని చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడల ద్వారా ప్రతి ఒక్కరు గుర్తింపు పొందాలని అన్నారు. రాబోయే తరాల వారికి యువత ఆదర్శంగా నిలవాలని అన్నారు. ఈకార్య క్రమంలో టిడిపి మండల కన్వీనర్ రావెళ్ల వీరెంద్ర చౌదరి, చెంచుకిషోర్‌బాబు, ముంగరగోపాల్, బాలబొమ్మ వెంకటేశ్వర్లు, కొండూరు సుధాకర్‌రెడ్డి, చెముకుల కృష్ణ చైతన్య, మునగాల రంగారావు తదితరులు పాల్గోన్నారు.

## యోగి వేమన శివకవి



**ఉదయగిరి జనవరి 19 ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ప్రజాకవి సంఘ సంస్కర్త యోగివేమన జయంతి వేడుకలను ఎంపిడిఒ ఐజాక్ ప్రవీణ్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర ్భంగా వేమన చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించిన ఎంపిడిఒ హైజాక్ ప్రవీణ్ మాట్లాడుతు విశ్వదాభిరామ వినురవేమ అనే మాట వినని తెలుగువారు ఉండరు. ఒక్క వేమన పద్యం కూడా రాని తెలుగువారు ఉండరని లోకోక్తి అన్నారు. వేమన సుమారు 1652 నుండి 1730 మద్యకాలంలో జీవించారు. వేమన కొండవీటిరెడ్డిరాజ వంశానికి చెందిన వారని, గండికోట దుర్గాధిపతులతో సంబంధం కలిగిన వారని, సిపి బ్రౌన్ చెపి ్పన ప్రకారం ఆయన శివకవి అని తెలిపారు. ఆయన కడప మండలంలోని ఒక చిన్నపల్లెలో మద్యతరగతి కుటుంబంలో జన్మించారని బ్రౌన్ ద్వారా వేమన పద్యాలు 1839లో పుస్తక రూపంలో తొలిసారి వెలుగులోకి వచ్చాయని తెలిపారు. అనంతమైన విలువగల సలహాలు, సూచనలు, తెలుగుసంగతులు పొందుపరచారని తెలిపారు. ఈకార్యక్రమంలో ఇఒపిఆర్‌డి , ఏపిఒ, మండల ప్రజాపరిషత్ సిబ్బంది పాల్గోన్నారు.

## స్ట్రాంగ్ రూమ్ వద్ద బాధ్యతగా విధులు



**కోవూరు, జనవరి 19ప్రభాతవార్త** : కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో ఈ నెల 22 ఆదివారం జరిగే కానిస్టేబుల్ రాత పరీక్షకు సంబంధించిన ప్రశ్నాపత్రాలు భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్ వద్ద విధులు నిర్వహించే రిజర్వ్‌డ్ ఆర్మ్‌డ్ గార్డులు తమకు కటాయించిన విధులను బాధ్యతగా చేపట్టాలని కోవూరు సీఐ రామకృష్ణారెడ్డి సూచించారు. ఈ సందర్భంగా ఆయన ఆ ప్రాంతంలో విధులు నిర్వహించే వారికి పలు విషయాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కోవూరు ఎస్సై డి. వెంకటేశ్వరరావు, వెంకటాద్రినాయుడు, హెడ్ కానిస్టేబుల్ రషీద్, మధు, తదితరులు ఉన్నారు.


## నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన పెంచలయ్య

**నెల్లూరు జనవరి 19, ప్రభాతవార్త-వైద్యం** నగరంలోని సంతపేటలో ఉన్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖా కార్యాలయంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖా విశ్రాంత ఉద్యోగుల 2023 క్యాలెండర్‌ను డీఎంహెచ్ఓ ఎం. పెంచలయ్య ఆయన ఛాంబర్‌లో గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అధ్యక్షుడు కె.ఇ.సి. విద్యాసాగర్, లీగల్ అడ్వైజర్ వారణాశి. శేషగిరిరావు, హంస అధ్యక్షుడులు చేజర్ల. సుధాకర్, అరెకొండ. హరిబాబు, జనరల్ సెక్రెటరీ కల్పం. శ్రీనివాసులు జాయింట్ సెక్రెటరీ షేక్. ఖాదర్‌మస్తాన్, మస్తానయ్య, పంచరత్నం, పి. శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు స్వయం ఉపాధి కోసం కుట్టు మిషన్ల పంపిణీ అభినందనీయం

**కావలి, జనవరి 19 ప్రభాతవార్త** మహిళల స్వయం ఉపాధి కల్పనలో భాగంగా కుట్టు మిషన్లు పంపిణీ చేయడం ఎంతైనా అభినందనీయమని ట్రాన్స్‌కో డిఇ విజయ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కావలి పట్టణంలోని లక్ష్మి ఫిజియో థెరిపి డాక్టర్ మాధవరెడ్డి కళాశాలలో చేతన ఫౌండేషన్ సహకారంతో శ్రీ సాయి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 15 కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌కో డిఇ విజయ్‌కుమార్‌రెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. పేద మహిళలకు స్వయం ఉపాధి కల్పించడంలో స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. మహిళాభ్యుదయానికి సేవా సంస్థలు ఇచ్చే సహకారంతో సమాజాభివృద్ధికి దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కావలి మున్సిపల్ కమిషనర్ బి. శివారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ఇంటికి ఒకరు కష్టపడే రోజులు కావని అవకాశం వున్నంత వరకు ఇంట్లో ప్రతి ఒక్కరు తమ నైపుణ్యాన్ని చూపించి ఆర్థికంగా ఎదగాలన్నారు. పేద మహిళలకు ఉపాధిలో భాగంగా చేతన ఫౌండేషన్, శ్రీ సాయి ఛారిటబుల్ ట్రస్ట్‌లు అండగా నిలవడం అభినందనీయమన్నారు. మహిళ ఆనందంగా వుంటే సమాజమే అభివృద్ధి చెందుతుందన్నారు. ఒకటవ పట్టణ మహిళా ఎస్ఐ ఆదిలక్ష్మి మాట్లాడుతూ ఈ ట్రస్ట్‌ల సేవలు, చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. రోటరీ క్లబ్ సీనియర్ సభ్యుడు డాక్టర్ మాధవరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో చేతన ఫౌండేషన్ ప్రతినిధి వెనిగళ్ల వెంకటేశ్వరరావు, సునీల్‌రెడ్డిలు 15 కుట్టు మిషన్లు అందజేశారు. శ్రీ సాయిఛారిటబుల్ ట్రస్ట్ మాధవి, సందీప్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ కార్డుకు ఆధార్ సీడింగ్ మరింత వేగవంతం కావాలి



**కోవూరు, జనవరి 19ప్రభాతవార్త** : కోవూరు మండలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనిచేసే కూలీలకు సంబంధించి 13562 జాబ్ కార్డులు కలిగి ఉన్నాయని, వాటన్నింటికీ ఆధార్ సీడింగ్ మరింత వేగవంతం కావాలని ఎంపీడీవో శ్రీహరి సూచించారు. కోవూరులోని కార్యాలయంలో జరుగుతున్న ఆధార్ సీడింగ్ కార్యమ్రాన్ని గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు 9566 జాబ్ కార్డులకు ఆధార్ అనుసంధానం పూర్తి అయిందని, మిగిలిన 4096 కార్డులకు అనుసంధానం కార్యక్రమాన్ని సకాలంలో పూర్తిచేసేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు.

## వైభవంగా పూలంగి సేవ



**కోవూరు, జనవరి 19ప్రభాతవార్త** కోవూరులోని జాతీయ రహదారిలో వెలసి ఉన్న షిరిడీ సాయిబాబా మందిరంలో గురువారం స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు జగదష్ స్వామి ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్న దాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పూ లంగి సేవ, పల్లకి సేవ కార్యక్రమాలను కన్నుల పం డువగా చేపట్టారు.. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మ న్ పచ్చిపాల సుజాత, ఆలయ ట్రీస్టీ పచ్చిపాల రాధా కృష్ణారెడ్డి, విజయలక్ష్మి దంపతులు , భక్తులు ఉన్నారు.

## రాపూరులో ఘనంగా యోగి వేమన జయంతి




**రాపూరు, జనవరి 19 ప్రభాతవార్త** మండల కేంద్రమైన రాపూరులోని యంపీడీఓ కార్యలయం, రెవెన్యూ కార్యలయం, గ్రామ సచివాలయాలలోగురువారం యోగి వేమన జయంతి వేడుకలను ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా కార్యలయాలలో ప్రత్యేకంగాయోగి వేమన చిత్రపఠాలను ఏర్పాటు చేసి పూలమాల వేసినివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తహశిల్దార్ శ్యాంసుదర్‌రాజు, యంపీడీఓ ఆమోష్ బాబు, యంఇఓ శ్రీనివాసులు, పంచాయితీ విస్తరణాధికారి వీర్రాజు, సీనియర్ సహాయకుడుపిల్లకదుపు చంద్రశేఖర్, జూనియర్ సహాయకురాలు ఉదయయిని, ఉపాధి హామీ పథకం ఎపిఓ చంద్రయ్య, కార్యలయం సిబ్బంది అన్సర్ బాబా, కోటమ్మ, రాధాక్రిష్ణ, రాపూరు బిట్ 2, సిద్దవరం యంపీటీసిలు రేవూరు రామచంద్రయ్య, పోలంరెడ్డి పెంచల రెడ్డి, వైసిపి నాయకులు ఏటూరు రమణా రెడ్డి, కూకాటీ పెంచలయ్య, మాజీ యంపీపీ ఇసళ్ళ సూర్యప్రకాష్ తదితరులన్నారు.

## జె.సి.ఎస్ మండల కన్వీనర్ దందోలుకు అభినందనలు



**రాపూరు, జనవరి 19 ప్రభాతవార్త** రాపూరు మండల జె.సి.ఎస్ కన్వీనర్‌గా నియమితులైన దందోలు లక్ష్మీనారాయణ రెడ్డికి వైసిపి నాయకులుగురువారం అభినందనలు తెలిపారు. వెంకటగిరి నియోజవకర్గం వైసిపి సమన్వయకర్త, తిరుపతి జిల్లా వైసిపి ఆధ్యక్షులు, రాష్ట కమ్యూనిటీ డెవలప్‌మెంట్ బోర్డు చైర్మన్ నెదురుమల్లి రాంకుమార్ రెడ్డి, నియోజకర్గంలోని 6 మండలాలకుజె.సి.ఎస్ కన్వీనర్‌లను బుదవారం ప్రకటించారు. ఈ క్రమంలో రాపూరు పంచాయితీ పరిధిలోని సైదాదుపల్లిగ్రామానికి చెందిన దందోలు లక్ష్మీనారాయణ రెడ్డికి మండల కన్వీనర్ భాద్యతలు అప్పగించారు. దీంతో రాపూరులోనిబాలజీ కళ్యాణ మండపం ముందు వైసిపి నాయకులు పెద్ద కెక్‌ను ఏర్పాటు చేసి రాష్ట ఫైనాన్స్ కార్పోరేషన్ ఛైర్మన్ మేరిగ మురళీధర్, కన్వీనర్ దందోలు నారాయణ రెడ్డిలు కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కలపాటి మధుసూధన్‌రెడ్డి, కేతా సుబ్బారెడ్డి, యం. గోపాల్ రెడ్డి, రేవూరు వరబాబు, బోమ్మిరెడ్డి రమణా రెడ్డి, మునగాల విజయ్, మాజీ సర్పంచ్ పి. వెంకటసుబ్బయ్య, సంజీవ రెడ్డి, పెద్ద ఎత్తున వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

## సైదాపురం తహసీల్దారు బదిలీ



**సైదాపురం, జనవరి 19, ప్రభాతవార్త:** మండలంలో తహసీ ల్దారుగా విధులు నిర్వర్తిస్తున్న పాల కృష్ణను ఉన్నతాధికారులు గురువారం వెంకటాచలం మండలానికి బదిలీ చేశారు. ఈ సందర్భంగా వెంకటాచలం మండలంలో విధులు నిర్వహిస్తున్న నాగరాజును భూసేకరణ ప్రక్రియలో అవకతవకలకు పాల్పడినట్లు నిర్ధారించి జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేయడంతో ఆయన స్థానంలో కృష్ణను నియమించారు. అయితే ఈ బదిలీ సాధారణ బదిలీనా లేక రాజకీయ సమీకరణాల నేపథ్యంలో బదిలీనా అనేది ప్రజల్లో అనుమానం వ్యక్తమవుతుంది. అయితే సైదాపురం తహసీల్దారుగా ఇంకా ఎవరినీ నియమించలేదు.

## ట్రాక్టర్ ఇసుక 3 వేలా 5 వందలు



**బుచ్చి జనవరి 19 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలో ట్రాక్టర్ ఇసుక 3 వేలా 5వందల రూపాయాలు పలకతుం డడంతో నిర్మాణదారులు హడలిపోతున్నారు. టన్ను ఇసుక 475 రూపాయాలు చెల్ల్లించాలని, ఒక్క ట్రాక్టర్‌కి 5 టన్నుల ఇసుక,బాడుగ వెరసి 3 వేలా 5 వందలు రూపాయాలు చెల్లించాల్సి రావడంతో ప్రజ లు అల్లాడిపోతున్నారు.మినగల్లు నుండి బుచ్చిరెడ్డి పాళెంకి ఇసుక ట్రాక్టర్ రావాలంటే 3500 చెల్లిం చాల్సి వస్తుంది .దీనితో నిర్మాణాలు చేయాలంటే ప్రజలు హడలిపోతున్నారు.ముందే శూన్య మాసం దానికి తోడు ఇసుక రేటు భారీగా ఉండడంతో నిర్మా ణా పనులు నత్తనడక నడుస్తున్నాయి.ఇసుక రేటు తగ్గితే బాగుం టుందని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## సంక్షేమ పథకాలే జగనన్నను ముఖ్యమంత్రిగా చేస్తాయి



**బిట్రగుంట, జనవరి 19 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే మరోమారు వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి పదవి చేపట్టేలా చేస్తాయని కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి చెప్పారు. బోగోలు మండలం కోళ్ళదిన్నె గ్రామంలో 79వ రోజు గురువారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా తన ఎన్నికల మ్యానిఫెస్టోలో నూటికి 98 శాతం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత ఎవరికి దక్కలేదన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మాత్రమే అమలు చేశారని ఆయన పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో, ప్రతి ఇంటిలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో లబ్ధిపొందని వారే లేరన్నారు. ప్రతిపక్షాలన్ని ఏకమైనప్పటికీ తిరిగి వైసిపిదే అధికారమని ఆయన జోస్యం చెప్పారు. ఆయన వెంట మండల పార్టీ కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు, ఎంపిటిసి సభ్యులు ఎ.కె.సుందర్‌రాజ్, ఎండివో ఆర్.గోవిందరావు, వివిధ శాఖల అధికారులు, గ్రామ, మండల పార్టీ నేతలు పాల్గొన్నారు.

## జగనన్న ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి



**కావలి రూరల్, జనవరి 19 ప్రభాత వార్త** కావలి రూరల్ మండల పరిధిలో జరుగుతున్న జగనన్న ఇళ్ళ నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని కావలి ఆర్డీవో శీనానాయక్ అధికారులను ఆదేశించారు. కావలి రూరల్ మం డల పరిధిలోని గౌరవరం, రుద్రకోట, ఆనెమడుగు లేఅవుట్లలో ఇళ్ల నిర్మాణాలను ఆర్డీవో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉగాది పర్వదినం నాటికి ఇళ్ళ నిర్మాణాలు పూర్తి చేసి గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలన్నారు. ఎక్కడ ఎటువంటి అలసత్వానికి తావులేకుండా పనిచేయాలని సూచించారు. నిర్మాణ పనులకు సంబంధించి సిమెంటు, స్టీలు, ఇసుక, కంకర సరఫరా చేయాలని హౌసింగ్ అధికారులను ఆదే శించారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం నాణ్యత లోపించకుండా ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలన్నారు. లబ్ధి దారులు కూడా అధికారులకు సహకరించి వెంటనే ఇళ్ళ నిర్మాణాలు పూర్తి చేసుకొని గృహ ప్రవేశాలు చేసు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి రమేష్‌నాయక్, ఎంపిడివో అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు, తహశీల్దార్ కె.మాధవరెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వరప్రసాద్, హౌసింగ్ ఎఇ నరేంద్ర, పంచా యతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రయాణం చేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలి



**కావలి,జనవరి 19 ప్రభాతవార్త** ప్రజలు వాహనాలలో ప్రయాణాలు చేసేటప్పుడు రోడ్డుపై తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించి ప్రాణాలు కాపాడుకోవాలని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. రహదారి భద్రత వారోత్సవాలను పురస్కరించుకొని కావలి ఎమ్మెల్యే నివాసంలో ఆర్టీవో కార్యాలయ అధికారుల సమక్షంలో రహదారి భద్రతా వారోత్సవాల గోడ పత్రికను ఎమ్మెల్యే ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రతి ఒక్కరు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కలిగి వుండాలన్నారు. అధికారులు ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తెలియజేస్తున్నా వాహనచోదకులు అజాగ్రత్తగా వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. ప్రాణాలు కన్నా ఏది ముఖ్యం కాదన్న విషయాన్ని దృష్టిలో పెట్టుకొని వాహనాలు నడిపే సమయంలో నిర్లక్ష్యం లేకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. సురక్షిత ప్రయాణంలో ప్రాణాలు కాపాడుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ సుందర్‌రావు, అసిస్టెంట్ ఇన్స్‌పెక్టర్ కరుణాకర్, కావలి రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రాజేష్, కావలి ఏరియా వైద్యశాల అడ్వయిజరీ కమిటీ బాధ్యులు, ప్రముఖ సంఘ సేవకుడు, వైసిపి నేత కలికి శ్రీహరిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రభుత్వ లక్ష్యం

**కందుకూరు,జనవరి19,ప్రభాతవార్త** రైతు సంక్షేమమే రాజ్యసంక్షేమమని ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి ఉద్ఘాటించారు.గురువారం సాయంత్రంస్థానిక ఏఎంసీలో జరిగిన ధరల స్థిరీకరణ సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో మూడువేల క్వింటాళ్ల మినుము తడిసినట్లు సమాచారం ఉంద న్నారు.వీటి కొనుగోలుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయనవివరించారు.ప్రభుత్వం అధిక వర్షాలకు నష్టపోయిన రైతులకు ఇన్పుట్ సబ్సీడీ కింద శనగవిత్తనాలు సకాలంలోఇచ్చినట్లు ఆయన తెలిపారు.ఈ సంవత్సరం మామిడి దిగుబడి తగ్గే అవకాశాలు ఉన్నాయని ఆయన సూచించారు.పత్తి మార్కెట్‌లో బాగా డిమాండ్ ఉందని,జొన్న సాగుబడి తక్కువగా ఉందని,నువ్వుల సాగుబడి కేవలం పది హెక్టార్లు ఉన్నట్లు ఆయన తెలిపారు.పండుఈగ నిర్మూలనకు కృషి చేయాల్సి ఉందని శాస్త్రవేత్తలకు ఆయన సూచించారు.వీటిపై శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్మే మహీధర్‌రెడ్డి చెప్పారు.ఏఎంసీ ద్వారా వేరుశనగ చెక్‌పోస్టును ఏర్పాటు చేయడం జరిగందని,దీనిపై 49వేల రూపాయల సమకూరినట్లు ఎమ్మెల్మే తెలిపారు.ఈకార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడి ఎం.శేషగిరి,ఏవోలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాసులురెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బాలకృష్ణ

**నెల్లూరు జనవరి 19, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి .శ్రీనివాసులురెడ్డి జన్మదినం సందర్భంగా గురువారం ప్రముఖ సినీనటుడు, హిందూపురం శాసనసభ్యుడు నందమూరి.బాలకృష్ణ ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలియచేశారు. ఆయన ఆరోగ్యం గురించి బాలకృష్ణ అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకుని ప్రజాక్షేత్రంలోకి రావాలని ఆకాంక్షించారు. పూర్తిగా ఆరోగ్యం కుదుట పడిన తరువాత పార్టీ కార్యక్రమాలను చూడాలన్నారు. తన పూర్తి సహాయ సహకారం ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. మీరు తనకు సోదరుడు లాంటి వారని, అన్ని విధాలుగా అండగా ఉంటానని తన అభిమానాన్ని, ఆత్మీయతను చాటుకున్నారు. కోటంరెడ్డి.శ్రీనివాసులురెడ్డి బాలకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి జన్మదిన వేడుకలు



**నెల్లూరు జనవరి 19, ప్రభాత వార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి. శ్రీనివాసులురెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు మీడియా కోఆర్డి నేట ర్, బాలకృష్ణ ఫ్యాన్స్ అసోసియేషన్ రూ రల్ నియోజకవర్గ అధ్యక్షుడు జల దంకి. సుధాకర్ ఆధ్వర్యంలో సింహపురి చిల్డ్రన్స్ అ నాథాశ్రమంలో చిన్నారులతో కలిసి కేకు కట్ చేసి వారికి తినిపించారు. నిరాశ్రయు లైన వారికి చలికోట్లు, బట్టలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీసెల్ టీడీపీ అధికార ప్రతినిధి మాతంగి.కృష్ణ, సయ్యద్,అబిదాసుల్తానా, రూరల్ బీసీసెల్ కార్యదర్శి సుబ్బరాయుడు రూరల్ మైనార్టీ నాయకుడు సయ్యద్‌హాఫీజ్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా యోగివేమన జయంతి వేడుకలు



**సీతారామపురం జనవరి 19 ప్రభాతవార్త** మహాకవి యోగివేమన ప్రజా కవి గొప్ప తాత్వక వేత్త అని ఎంఇఒ మస్తాన్ వలి తెలిపారు. గురువారం యోగి వేమన జయంతి వేడుకలు కోట వీధిలోని ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాకవి వేగివేమన చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ఎంఇఒ మస్తానవలి మాట్లాడుతు యోగి వేమన జయంతి వేడుకలు ప్రతి ఏటా జనవరి 19 వ తేదిన అధికారికంగా నిర్వహించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని అన్నారు. ఓ చిన్న నిరుపేద కు టుంబంలో జని ్మంచిన వేమన మహాకవిగా గుర్తింపు పొందారని అన్నారు. యోగివేమన అంటే తెలియని వారు ఉండరని ఆయన పద్యాలు వినని వారు ఉండరని పేర్కున్నారు.అనంతరం మధ్యాహ్న బోజనం పథకాన్ని పరిశీలించి విద్యార్దులతో కలిపి బోజనం చేశారు.ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఓ .వి రామకృష్ణం రాజు, ఉపాధ్యాయులు కలివెల రవిచంద్ర,ప్రమీలాదేవి, రహమత్తుల్లా, వెంగయ్య,పాల్గోన్నారు.అదే విధంగా స్దానిక వేదగర్భ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో వేమన జయంతి వేడుకలు నిర్వహించారు.

## గడగడపకు కార్యక్రమానికి ఎమ్మెల్యే ప్రసన్నరాక

**బుచ్చి జనవరి 19 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని 5వ వార్డులో గడపగడకు మన ప్రభుత్వం కార్యక్రమానికి కోవూరు శాసన సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి వస్తున్నట్లు నగర అద్యక్షులు టంగు టూరు మల్లికార్జునరెడ్డి తెలిపారు. ఉదయం 8 గంటల నుండి కార్యక్రమం ప్రారంభం అవుతుందని వారు తెలిపారు.కార్యక్రమానికి అధికారులు,నాయ కులు,సచివాలయ సిబ్బంది,వాలింటర్లు హాజరు కావాలని పిలుపునిచ్చారు.

## హౌసింగ్ లబ్దిదారుల రిజిస్ట్రేషన్ త్వరితగతిన చేయండి

**సీతారామపురం జనవరి 19 ప్రభాతవార్త** మండలంలోని 14 పంచాయితీలలో ఉన్న హౌసింగ్ కాలనీలలో పట్టాలు తీసుకున్న 6 వందల 37 మంది లబ్దిదారుల వివరాలు ఆన్‌లైన్‌లో రిజిష్టేషన్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని ఎంపిడిఒ ఐజాక్ ప్రవీణ్ తెలిపారు. గురువారం స్దానిక కార్యాలయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమీక్షా సమావేశం నిర్వహించి రిజిష్టేషన్ వేగవంతం చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో పిఆర్ఎఇ శ్రీనివాసరాజు,హౌసింగ్ వర్క్ఇనస్పెక్టర్ చెన్నరాయుడు,ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గోన్నారు.

## కావలి అభివృద్ధి కావాలి...దోపిడీ పోవాలి

**కావలి, జనవరి 19 ప్రభాతవార్త** కావలి అభివృద్ధికి పాటుపడుతూ, జరుగుతున్న దోపిడీకి చరమగీతం పాడుతూ సేవ్ కావలి నినాదంతో ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ వేదిక గురువారం ఏర్పాటైంది. కావలి సిపియం కార్యాలయంలో ఈ పరిరక్షణ వేదిక రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రజాస్వామిక పరిరక్షణ వేదిక కన్వీనర్‌గా కరవది భాస్కర్ (సిపిఐయంయల్ న్యూడెమోక్రసీ), సభ్యులుగా పసుపులేటి పెంచలయ్య(సిపియం),దామా అంకయ్య, కె.నాగరాజు(సిపిఐ), ప్రముఖ న్యాయవాది చింతాల వెంకట్రావు (కాంగ్రెస్), జ్యోతిబాబురావు(టిడిపి), లక్ష్మిరెడ్డి(సిపిఐయంయల్), జి.నాగార్జున(జనసేన), ఏసురత్నం మాదిగ (ఎంఎస్‌పి), పెంచల నరసింహం(డివైఎఫ్ఐ), కృష్ణమోహన్(సిఐటియు), హాఫీజ్(ముస్లిం మైనార్టీ), ప్రవీణ్ (జనచైతన్య వేదిక), దేవకుమార్ మాదిగ, కత్తి శివయ్యలు పాల్గొని మాట్లాడారు. కావలి నియోజకవర్గంలో అభివృద్ధి భూతద్దం పెట్టి వెతికినా కానరాదన్నారు. 9 సంవత్సరాలు అధికారంలో కొనసాగుతున్న కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అభివృద్ధి చేయడంలో విఫలమయ్యారన్నారు. కేవలం దోపిడీ చేయడంలో మాత్రం సఫలమయ్యాడన్నారు. పట్టణానికి తాగునీరుకు చెందిన అమృత పథకం గత ప్రభుత్వ పథకంలో 80 శాతం పనులు పూర్తయినా మిగతా పనులు ఈ ప్రభుత్వంలో చేయలేకపోయారన్నారు. కావలి పట్టణంలో పదికి పైగా మురికి వాడలు వున్నాయన్నారు. వాటికి 12 శాతం నిధులు కేటాయించాలని వున్నా అమలు చేయలేని దుస్థితిలో కావలి ఎమ్మెల్యే, మున్సిపల్ అధికారులు వున్నారన్నారు. దగదర్తి ఎయిర్‌పోర్టు తరలిపోవడం, తుమ్మలపెంట రోడ్డు, బట్లదిన్నె రోడ్డు వేయలేకపోవడం ఈ ఎమ్మెల్యే వైఫల్యాలన్నారు. అలాగే పెద్దపవని రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేయలేకపోవడం, ట్రంకురోడ్డు విస్తరణ పనులు ఆగిపోవడం ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి వైఫల్యాలకు నిదర్శనాలన్నారు. కావలి మున్సిపాల్టీకి పాలకవర్గం లేకుండా చేసి మున్సిపల్ కమిషనర్ బి.శివారెడ్డి, ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డిలు ఇద్దరు నీకెంత, నాకెంత పద్దతిలో దోపిడీ చేస్తున్నారన్నారు. అక్రమ మట్టి తవ్వకాలు, అక్రమ లేఅవుట్లు, చట్టవిరుద్ధంగా అపార్ట్‌మెంట్లు, ప్రభుత్వ ఆస్తుల ఆక్రమణల తప్ప అభివృద్ధి లేదని దుయ్యబట్టారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి చేసిన అభివృద్ధి ఏమిటో, చేసిన దోపిడీ ఏమిటో కావలి నియోజకవర్గ ప్రజలు గమనించాలని కోరారు. కావలి నియోజకవర్గంలో అభివృద్ధి కోసం, దోపిడీకి వ్యతిరేకంగా జరిగే పోరాటంలో ప్రజలు, ప్రజాస్వామికవాదులు, మేధావులు, యువత కలిసి రావాలని పిలుపునిచ్చారు. సేవ్ కావలి నినాదానికి అన్ని వర్గాల మద్దతు ఇవ్వాలని వారు కోరారు.

## లింగన్నపాళెంకు తాగునీరు అందించి దప్పిక తీర్చండి

**కొండాపురం, జనవరి 19 ప్రభాతవార్త** కొండాపురం మండలం లింగన్నపాళెం గ్రామంలో నాలుగు రోజుల నుంచి తాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నామని వెంటనే తాగునీరు అందించి దప్పిక తీర్చాలని లింగన్నపాళెం గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. కొండాపురం మండలం సత్యవోలు టిడిపి కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మందపల్లి మాధవరావు, గ్రామస్తులు మాట్లాడారు. సంక్రాంతికి దూర ప్రాంతాల నుండి వచ్చిన బంధువులు, గ్రామస్తులు తాగునీరు లేక అల్లాడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని పలుమార్లు పంచాయతీ కార్యదర్శికి, స్థానిక సర్పంచ్‌కి తెలియజేసినా పట్టించుకోలేదని వాపోయారు. పంచాయతీలో చేసిన పనులకు కొంతమంది వార్డు సభ్యులు సంతకాలు పెట్టడం లేదని అందుకని బాగు చేయించనని సర్పంచ్ చెబుతున్నాడని విమర్శించారు. తెల్ల కాగితాలపై వార్డు సభ్యులు సంతకాలు పెడితే బాగు చేయిస్తానని లేకుంటే లేదని సర్పంచ్ చెప్పడం దారుణమన్నారు. ఉన్నతాధికారులు స్పందించి సమస్యని త్వరగా పరిష్కరించకపోతే జిల్లా కలెక్టర్‌ని కలిసి ఇక్కడే జరిగే విషయాలపై ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. వెంటనే అధికారులు స్పందించి గ్రామానికి నీరుచ్చేలా చర్యలు తీసుకోకపోతే ఎంత దూరమైనా వెళ్తామని వారు హెచ్చరికలు చేశారు.ఈ సమావేశంలో గద్దె వంశీ, మందపల్లి భాస్కర్, పసల భాస్కర్, మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పాలనలోనే మద్దూరుపాడు అభివృద్ధి



**కావలి, జనవరి 19 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ పాలనలోనే 1వ వార్డు మద్దూరుపాడులో అభివృద్ధి జరిగిందని ప్రస్తుత వైసిపి పాలనలో తట్ట మట్టి వేసిన పాపానపోలేదని తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు తెలిపారు. ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో భాగంగా గురువారం కావలి మున్సిపాల్టీ పరిధిలోని మద్దూరుపాడులో ఇంటింటికి వెళ్లి ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి అన్న కరపత్రాలను అందజేశారు. వైసిపి ప్రభుత్వ పాలనలో జరుగుతున్న దోపిడీ, దాడులు, అన్యాయాలు, అక్రమాలపై ప్రజలకు వివరించారు. చిన్నారులకు చాక్లెట్లు పంచుతూ మాలేపాటి అందరిని ఆకర్షించారు.గతంలో తెలుగుదేశం పార్టీ పాలనలో మద్దూరుపాడులో రోడ్లు, లైట్లు వేయడం జరిగిందన్నారు. అభివృద్ధి అంతా చంద్రబాబునాయుడు పాలనలో జరిగిందన్నారు. వైసిపి ప్రభుత్వం వచ్చాక అభివృద్ధిని గాలికొదిలేసి దోపిడీయే ధ్యేయంగా పనిచేస్తున్నారని దుయ్యబట్టారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలంటే తెలుగుదేశం పార్టీ మళ్లీ అధికారంలోకి రావాలన్నారు.ఈ రాష్ట్రాన్ని గాడిన పెట్టి అభివృద్ధి వైపు పరుగులు తీయాలంటే ఒక్క చంద్రబాబునాయుడు వల్లే సాధ్యమౌతుందన్నారు. ప్రజలు ఆలోచించి రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని గెలిపించి చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిగా గద్దెనెక్కించాలన్నారు.ఈ కార్యక్రమంలో కావలి మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, 1వ వార్డు అధ్యక్షుడు కొండా వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి కొమరా వెంకటేశ్వర్లు, వార్డు ముఖ్యనాయకులు పిలిమెట్ల సుబ్రమణ్యం, పట్టణ పార్టీ నేతలు పోతుగంటి శ్రీకాంత్, గుడిపల్లి వేణు,మహేంద్ర, గోవర్ధన్, శంకరయ్య, కొండలరావు, మనోహర్, వెంకటేశ్వర్లు, శీనయ్య, వేణు, జంపాని వెంకట్రావు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాలంటీర్ పోస్టులకు ఇంటర్వ్యూలు నేడే

**వింజమూరు,జనవరి19ప్రభాతవార్త:** మండలంలో ఖాళీగా ఉన్న వాలంటీర్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు శుక్రవారం ఎంపిడిఒ కార్యాలయంలో ఇంటర్వ్యూలు జరుగుతాయని ఎం పిడిఒ ప్రసన్నకుమారి తెలిపారు. వాలంటీర్ పోస్టు ఇంటర్వ్యూలకు హాజరయ్యే అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికేట్స్‌ను తమ వెంట తీసుకురావాలన్నారు. ఇంటర్వ్యూల అనంతరం అభ్యర్థులను ఎంపిక చేసి వారికి నియామక పత్రాలను అందజేస్తామన్నారు. కావున దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులందరూ హాజరు కావాలని ఆమె కోరారు.

## ఆదాని కృష్ణపట్నం పోర్టులో అంబరాన్ని అంటిన సంక్రాంతి సంబరాలు



**ముత్తుకూరు,జనవరి19,ప్రభాతవార్త** ఆదాని కృష్ణపట్నం పోర్టు ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు గురువారం ఉదయం ఘనంగా నిర్వహించారు.పోర్టు ఉద్యోగులు,కార్మికులు వారి కుటుంబసభ్యులతో కలిసి సందడి చేశారు.ముందుగా కృష్ణపట్నం సీఈఓ జి.జెరావు జ్యోతి ప్రజ్వలన చేసి సాంస్కృతిక కార్యక్రమాలలో



భాగంగా ఆట,పాటలతో సందడి చేశారు.ఈ సందర్భంగా జిజె రావు మాట్లాడుతూ ఉద్యోగులు,కార్మికులు ఎప్పుడూ పనే కాకుండా పండుగల సమయంలో వారి కుటుంబసభ్యులతో కలిసి ఆనందంగా గడపాలన్నారు. మన సాంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించామ న్నా రు. అందులో భాగంగా మహిళలు రంగవల్లి పోటీలు,గాలిపటాల పోటీలతో పాటు గంగిరెద్దులు,హరిదాసుల విన్యాసాలు ఎంతగానో ఆకట్టుకున్నాయన్నారు.ఈ పోటీల్లో ఉద్యోగులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారన్నారు.పోటీలలో ప్రతిభ కనపరిచిన వారికి ప్రోత్సాహక బహుమతులను సీఈఓ జిజె రావు,కార్పొరేట్‌అఫైర్స్ హెడ్ జి.వేణుగోపాల్,అడ్మిన్ హెడ్ గణేష్‌శర్మ,ప్రధానం చేశారు. పోర్టు ఆపరేషన్ హెడ్ మోహిత్‌శకావత్ హెచ్‌ఆర్‌డిజిఎం,సిహెచ్.శ్రీనివాస్,సిసిఎంహెడ్ రామానంద్‌యాదవ్,సెక్యూరిటీ హెడ్,వెంకటేష్ భాస్కంన్,మెరైన్ హెడ్ పాడియా,టెక్నో కమర్షియల్ హెడ్ అశోక్ మిశ్ర,జయరాజ్ పిళ్లై,మీడియా మేనేజర్ బొనిగి శ్రీనయ్య,పి.శ్రీనివాసులు,రాజేష్‌తో పాటు వివిధ విభాగాల హెచ్వోడీలు,అడ్మిన్,హెచ్‌ఆర్ టీమ్ పాల్గొన్నారు.

## యోగివేమన జయంతి వేడుకలు



**వింజమూరు, జనవరి19ప్రభాతవార్త:** వింజమూరులోని తహసిల్దార్ కార్యాలయం, ఎంపిడిఒ కార్యాల యంలో ఘనంగా యోగివేమన జయంతి వేడుకలను గురువారం నిర్వహించారు. ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ ప్రసన్నకుమారి, తహసిల్దార్ కార్యాలయంలో ఆర్ఐ శిరాజ్ ఆధ్వర్యంలో ఈవేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రెడ్డిరాజుల కాలా నికి చెందిన యోగివేమన వేమారెడ్డిగా అప్ప ట్లో ప్రసిద్ధి చెందారన్నారు. ఆయన సంఘ సంస్కర్తగా , ప్రజా కవిగా పేరొందారన్నారు. ఆయన జీవితంలో అనేక భోగభాగ్యాలను అనుభవించి తన గురువు అభిరామయ్య ఉపదేశంతో యోగిగా మారారన్నారు. అప్పటి నుండి యోగి వేమనగా అనేక రచనలు చేసి సమాజంలోని అనేక మూఢనమ్మకాలను తొలగించేందుకు కృషి చేశారన్నారు. ఆయన తన గురువుకోసం మకుటాన్ని తయారుచేసి వేమన శతకాన్ని రచించారన్నారు. ఈ శతకం ఎంతో ప్రసిద్ధి చెందిందన్నారు. వర్షానికి తడవని వారు , వేమన పద్యం రానివారు ఎవరూ ఉండరని, ఏదో ఒక సమయంలో ఎక్కడో ఒకచోట వేమన పద్యా న్ని పాడుకుంటూ ఉంటారన్నారు.ఎంఇఒ మాలకొండలరావ్, రెవెన్యూ, మండలాభివృద్ధి కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చక్కని వేదిక-సద్వినియోగం చేసుకోండి



**వలేటివారిపాలెం జనవరి 19, ప్రభాతవార్త** ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న గడపగడపకు ప్రభుత్వం కార్యక్రమం ప్రజా సమస్యల పరిషా ్కరానికి చక్కని వేదకని సద్వినియోగం చేసుకోవాలని పోకూరు వైసీపీ సీనియర్ నేత ఎమ్మెల్యే ముఖ్యఅనుచరులు ఉన్నం శరత్ అన్నారు. ఇందులో బాగంగా శుక్ర,శనివారాల్లో పోకూరులో గడపగడపకు ప్రభుత్వం కార్యక్రమాన్ని పోకూరులో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమానికి ప్రజానేత నిరాడంబరుడు, నిత్య కృషీవలుడు కందుకూరు శాసనసభ్యులు ఎం. మహీధర్‌రెడ్డి పాల్గొనన్నారని శరత్ తెలిపారు.ప్రభుత్వ సంక్షేమకార్యక్రమాల అమలు తీరుతెన్నులను ఎమ్మెల్యే ప్రజల సమక్షంలో తెలుసకోనున్నట్లు ఆయన తెలిపారు. వీటితో పాటు అధికార ప్రభుత్వ యంత్రాంగం అంతా రెండు రోజులుపాటు గడపగడపకు తిరగ నున్నట్లు తెలిపారు. ప్రజలు తమసమస్యల పరిష్కారానికి ఇదొక చక్కని వేదిక అని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని శరత్ ప్రజలకు సూచించారు.

## ఘనంగా యోగి వేమన జయంతి



సైదాపురం, జనవరి 19, ప్రభాతవార్త: మండల కేంద్రమైన సైదాపురంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో పురుషోత్తం శివకుమార్ ఆధ్వర్యంలో యోగి వేమన జయంతి సందర్భంగా గురువారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ యోగి వేమన జయంతిని రాష్ట్రం వేడుకగా జరపాలని ప్రభుత్వం ఆదేశాలివ్వడంతో ఈ మేరకు కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రజాకవి, సంఘ సంస్కర్త అయిన వేమన పద్యాలతో ప్రజలలో పరివర్తన తెచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ భాస్కర్‌రావు, ఏఈఈ పీఆర్ దయాళ్, జెడ్పీటీసీ సభ్యులు పోలయ్య, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న గృహ నిర్మాణాల లక్ష్యం సాధించాలి



**తోటపల్లిగూడూరు, జనవరి 19, ప్రభాత వార్త:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జగనన్న గృహ నిర్మాణాలలో భా గంగా లక్ష్యం సాధించేందుకు చొరవ చూపాలని మండల స్పెషల్ ఆఫీసర్ చేజర్ల శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం పీపీ ఉప్పల స్వర్ణలత అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ జగనన్న కాల నీలలో పూర్తి కాని గృహ నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకోవలసిన అవసరాన్ని గుర్తు చేశారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు తమ తమ శాఖలపై జరుగుతున్న పురోగతిని సభకు వివరించారు. నరుకూరు ఎంపీటీసీ కొణతం రఘుబాబు మాట్లాడుతూ తన ప్రాదేశిక నియోజ కవర్గం నరుకూరులో ప్రధాన సమస్యలు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. స్మశాన అభివృద్ధి వసతులు ఇప్పటివరకు పంపిణీ చేయని ఇంటి నివేశనా స్థలాలు కోడూరు కాలువ గట్టుపై ఆక్రమణ తదితర విష యాలను ప్రస్తావించి పరిష్కరించాలని కోరారు. దీనిపై అధికారులు సానుకూలంగా స్పందించారు.ఎంపీడీవో హేమలత, జెడ్పీటీసీ శేషమ్మ, వైస్ ఎంపీపీలు చెరుకూరు శ్రీనివాసులు, కంజి నీలమ్మ, ఎంపీటీసీలు, సర్పంచులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజా కవి వేమన జయంతి

**తోటపల్లిగూడూరు, జనవరి 19, ప్రభాతవార్త:** ప్రజా భావాలకు అనుగుణంగా తన కవిత్వం ద్వారా ఆటవెలది పద్యాలతో పామరులకు అర్థమయ్యేలా నీతివంతమైన సాహిత్యాన్ని అందించిన ప్రజాకవి వేమన జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తోటపల్లి గూడూరు ఎంపీడీవో హేమలత మండల పరిషత్ కార్యాలయంలో యోగి వేమన జయంతి నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వేమన రచనలోని గంగిగోవు పాలు గరిటడైనను చాలు పద్యభావాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ చేజర్ల శ్రీనివాసులు, ఈవోపీఆర్‌డీ నారాయణరెడ్డి, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.